విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 14, మే 2024

ప్రజలు మావైపే..

- అభ్యర్థులు ఎవరి ధీమాలో వారు
- ఓటర్లదే తుది నిర్ణయం..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇరుపార్టీల అభ్యర్థులు ప్రజలు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఆళ్లగడ్డ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి గంగుల బ్రిజేంద్రరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ప్రజలు తమకు జరిగిన మంచిని చూసి మరోసారి మంచి జరగాలని తీర్పునిచ్చారని ఆయన అన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజా వ్యతిరేకత ఈరోజు జరిగిన ఓటింగ్‌తో స్పష్టమైందన్నారు. టీడీపీ అధికారంలోనికి వస్తే భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా తమకు తమ ఒక పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుందని ప్రజలు విశ్వసించి తమకు అనుకూలంగా తీర్పునిచ్చారని అన్నారు. ఇరుపార్టీల అభ్యర్థులు తమ గెలుపుపై ధీమాతో ఉన్నప్పటికీ ప్రజలు ఎలాంటి తీర్పునిచ్చారన్న ఆందోళన ఇరు పార్టీల నాయకుల్లో మొదలైంది. నియోజక వర్గంలో యువత, మహిళలు ఉత్సాహంతో ఓటు హక్కును వినియో గించు కున్నారు. ఉదయం 7 గంటల నుంచి ప్రజలు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడంతో ప్రజా సంక్షేమానికి పట్టం కట్టారా.. వైసీపీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత అన్నది స్పష్టం కావాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ వచ్చే జూన్ 4న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

రెండు గ్రామాలు మినహా అన్నిచోట్ల ప్రశాంతం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలో రెండు గ్రామాలలో చోటు చేసుకున్న ఘటనలు మినహా మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా సోమవారం ముగిసింది. చాలా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో పాటు తెల్లవారుజామున కురిసిన వర్షం కారణంగా పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఓటు వేసేందుకు చాలా సమయం పట్టడంతో ఓటర్లు లైన్లలో నిలువలేక అసహనం వ్యక్తం చేశారు. ఎండ ప్రభావం చాలా వరకు తగ్గడంతో ఓటర్లు ఓటు వేసేందుకు కదిలి వచ్చారు. నాయనపల్లి పోలింగ్ కేంద్రం 16లో స్వతంత్ర అభ్యర్థికి ఏజెంట్ కూర్చున్న వ్యక్తిని పోలింగ్ కేంద్రం నుండి బయటికి పంపడంతో ఆ వ్యక్తికి సంబంధించిన వారు పెట్నీకోట గ్రామం నుండి భారీగా తరలి వచ్చి వైసీపీ ఏజెంట్లతో వాగ్వివాదానికి దిగారు. విషయం తెలిసిన పోలీసులు అక్కడికి చేరుకోవడంతో ఎవరికి వారు వెళ్ళిపోయారు. ఈ వివాదంపెట్నికోట గ్రామానికి పాకడంతో టీడీపీ, వైసీపీ నాయకులు కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులు గాయపడినట్లుసమాచారం. వివాదంలో పెట్నికోట టీడీపీ చెందిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుంటుండగా టీడీపీ నాయకులు కార్యకర్తలు పోలీసులను చుట్టూముట్టి నినాదాలు చేశారు. మండలంలో 50 పోలింగ్ కేంద్రాలు ఉండగా దాదాపు 43075 ఓటర్లు ఉండగా 79% ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని పలు గ్రామాలలో ఈవీఎంలు మొదట మురాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. మరికొన్ని గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలు ఉదయం ఏడు గంటలలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మహిళలు బారులు తీరారు. శిరివెళ్ల మండలం గోవిందపల్లె శిరివెళ్ల తదితర పోలింగ్ కేంద్రాలను పోలింగ్ సరళిని భద్రత ఏర్పాట్లను నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి పరిశీలించి ప్రశాంత పోలింగ్ కోసం క్రింది స్థాయి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. పోలింగు కేంద్రాల వద్ద ఎటువంటి అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత మధ్య కూలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరు ఉండకుండా చూడాలని,ఓటు వేసేందుకు వచ్చిన వారు మినహా ఎవ్వరు ఉండకుండా చూడాలని, 200 మీటర్ల దూరంలో వాహనాలు నిలుపుకోవాలని భద్రత సిబ్బందిని ఆదేశించారు. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో 70శాతం ఓటింగ్ నమోదు కాగా మరికొన్ని గ్రామాలలో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదయినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర -రుద్రవరం: మండలంలోని 51 పోలింగ్ కేంద్రాల పరిధిలో పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయమే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. మండల పరిధిలో అధికారులు ఏర్పాటు చేసిన 51 పోలింగ్ కేంద్రాల నందు 37656 మంది ఓటర్లు ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల నందు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. రుద్రవరంలో వర్షం పడినా లెక్కచేయకుండా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ కేంద్రాలను ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు పరిశీలించారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : లోకసభ, శాసనసభ ఎన్నికలు పట్టణంలో ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగాయి. మార్కెట్ యార్డ్ పోలింగ్ కేంద్రం 46, 50, 51, 52 తదితర బూతులలో ఉదయం 6 గంటలకు పోలింగ్ కేంద్రం కిక్కేరిసిపోయే విధంగా ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటు వినియోగించడానికి తరలివచ్చారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతంగా ఓటును పోలింగ్ కేంద్రంలో ఓటర్లు వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు దివ్యాంగులు, వృద్ధులు ఆటో, వీల్ చైర్‌ల ద్వారా ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలీసు బందోబస్తు మధ్య ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

స్వల్ప సంఘర్షణలతో ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర-మహానంది: శ్రీశైలనియోజకవర్గం, మహానంది మండలంలో స్వల్ప సంఘటనలతో సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. సోమవారం జరిగిన ఎన్నికలలో ఓటర్లు తెల్లవారగానే ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. కొన్ని చోట్ల చిన్న చిన్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచి బారులు తీరడంతో అభ్యర్థుల బావిషత్తు ఎలావుంటుందో తేలాల్సి ఉంది.

చెదురుమొదురు మినహా... అంతా ప్రశాంతం

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలో స్వల్ప సంఘర్షణలు మినహా మిగతా అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండలాల్లో ఓటింట్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నం అయినప్పటికీ రద్దీ తగ్గలేదు. ఫరూక్ నగర్ 71వ బూత్ వద్ద ఎమ్మెల్యే శిల్పా రవి లోపల దాదాపు అరగంట పాటు ఉండడంతో టీడీపీ అభ్యర్థి ఫరూక్ అభ్యంతరం వ్యక్తం చేశారు. టీడీపీ అభ్యర్థి ఫరూక్‌ను 71వ బూత్ లోకి అనుమతించకపోవడంతో పరుక్పాటు టీడీపీ శ్రేణులు అభ్యంతర వ్యక్తం చేశాయి. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.

డోన్‌లో : ఆదివారం రాత్రి డోన్ మండలంలో కురిసిన వర్షానికి సోమవారం పోలింగ్ కేంద్రాల్లో కరెంట్ సరఫరా నిలవడంతో విద్యుత్ అధికారులు, రెవెన్యూ విద్యుత్ సరఫరాను యదావిధిగా కొనసాగించారు. దీంతో కొన్ని చోట్ల పోలింగ్ లేటుగా ప్రారంభమైంది. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. మండలంలో ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. ఎప్పుడులేని విధంగా ఓటర్లు ఓటు హక్కును ఉపయోగించుకోవడానికి ఎగబడ్డారు. దాదాపు రాత్రి 8 గంటలకు 80 శాతం పోలింగ్ జరిగినట్లు తెలిసింది.

చాగలమర్రిలో : మండలంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9 గంటల వరకు పోలింగ్ మందకోడీగా సాగిన తరువాత ఓ మోస్తరుగా పోలింగ్ పక్రియ సాగింది. చాగలమరి పట్టణంలోని ఆర్సీఎం స్కూల "లోని బూతు నెంబర్ 210, 217, 228 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మోరాయించడంతో దాదాపు రెండు గంటలుఆలస్యం పోలింగ్ ప్రారంభమయింది. మరి కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు సరిగా లేక ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఉయ్యాలవాడలో: పలు కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో రెండు గంటలు ఆలస్యంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో 43, 44, 45, 46 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయిస్తుండడంతో పోలింగ్ మందకొడిగా కొనసాగింది. కొందరు ఓటర్లు కేంద్రాల వద్దకు వచ్చి వేచి ఉండలేక వెనుతిరిగి వెళ్లారు. కొందరు అలాగే గంటల తరబడి వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హరివరం, నర్సిపల్లె, మాయలూరు, తుడుములదిన్నె గ్రామాల్లో ఈవీఎంల మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా మొదలు కావడంతో పోలింగ్ సమయం ఆరు గంటలు దాటిన తర్వాత క్యూ లైన్ లో వేచి ఉన్నారు.

పాములపాడులో : మండలంలో అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగిందని ఎంపీడీవో సరస్వతి తెలిపారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించీ ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి సంఘటన జరగకుండా ఎలక్షన్ల యంత్రాంగం కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటర్లు పోటెత్తడంతో కొన్ని గ్రామాల్లో రాత్రి 8, 9 గంటల వరకు వరకు ఓటింగ్ జరగవచ్చని ఆమె తెలిపారు.

త్మకూరు రూరల్‌లో: శ్రీశైలం నియోజకవర్గంలో జరిగిన సాధారణ ఎన్నికలలో 74 శాతం ఓట్లు పోల య్యాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పెద్ద అనంతపురం గ్రామంలో మూడు గంటలపాటు పోలింగ్ నిలిచిపోయింది. అప్రమత్తమై 3 గంటల తర్వాత సరిచేసి యధావిధిగా పోలింగ్ నిర్వహిం చారు. సొంత మార్కెట్ పోలింగ్ బూత్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జూపాడుబంగ్లాలో: మండలంలోని 33 పోలింగ్ కేంద్రాలలో పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలె 33 పోలింగ్ కేంద్రాల నందు మొత్తం 29637 మంది, పురుషులు 14472, స్త్రీలు 15164 మంది ఓటర్లు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల నందు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

బనగానపల్లెలో: మండలంలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. సాయంత్రం 5 వరకు 70శాతం పోలింగ్ నమోదయింది. ఎన్నికల ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

నందికొట్కూరులో: నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో దాదాపు 76 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గ పరిధిలో అక్కడక్కడా చిన్నచిన్న ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పలు పోలింగ్ కేంద్రాల్లో ఏవీఎంలు మొరాయించడంతో ఎన్నికల ప్రక్రియ ఉదయం ఆలస్యంగా ప్రారంభమైంది. నందికొట్కూరు పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఏవీఎంలు మొరాయించాయి. బ్రాహ్మణ కొట్కూరు, నాగటూరు, కోళ్ళ బావాపురం, బైరెడ్డి నగర్‌లో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.

వెలుగోడులో: మండలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలం మొత్తం 47 పోలింగ్ స్టేషన్లు ఉండగా 41, 739 మంది ఓటర్లు ఉన్నారు. జమ్మి నగర్, గట్టు తండా, అబ్బిరాజు గుంట గిరిజనులకు పోలింగ్ బూత్ ను వెలుగోడు ఉర్దూ స్కూల్ నందు ఏర్పాటు చేయడంతో, సుమారు 2 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ఓట్లు వేయాల్సి వచ్చింది. ఎస్ఐ భూపాలుడు, ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణం ఆధ్వర్యంలో బందోబస్తుతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ఓటును వినియోగించుకున్న శిల్పా..

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: వైసీపీ భారీ మెజారిటీతో గెలవబోతుందని శ్రీశైలం అసెంబ్లీ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 72 వ పోలింగ్ స్టేషన్‌ను శిల్పా చక్రపాణి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఓటమి భయంతోనే గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. వారు గొడవలకు దిగిన వైసీపీ నాయకులు సమన్వయం పాటించి సర్దుకుని పోవాలని కోరారు. గతంలో కంటే పోలింగ్ శాతం భారీగా అత్యధికంగా నమోదవుతుందని, ఇది వైసీపీ ప్రభుత్వానికి మద్దతుగా ఓటర్లు తరలివస్తున్నారని, గతంలో కంటే భారీ మెజారిటీతో గెలుస్తున్నానని ఆనందోత్సవాన్ని వెల్లడించాడు.

ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రుద్రవరం మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి, కుటుంబీకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయ పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి తనయుడు గంగుల భరత్ రెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని తోమ్మండ్రు వీధిలోని పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని ఎస్. లింగందిన్నె గ్రామంలో ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఆయన సోదరులు ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల ప్రతాపరెడ్డి, కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర-అవుకు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాణ్యం మాజీ శాసనసభ్యుడు బిజ్జం పార్థసారధి రెడ్డి, ఆయన సతీమణి ప్రణీత రెడ్డిలు మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసిపి ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, చల్ల కుటుంబ సభ్యులు అవుకు పట్టణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి, చల్లా విక్రాంత్ రెడ్డిలు ఉప్పలపాడు గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మహిళలు, యువకులు, వృద్ధులు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మొదటిసారిగా ఓటు హక్కును వినియోగించు కున్న యువకులు తమ ఓటు హక్కును మొదటిసారిగా వినియోగించు కున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఉదయము ఓ మోస్తారు చినుకులు కురవడం ఎండ ప్రభావం కూడా ఎక్కువ ఉండకపోవడంతో 73 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి గోకుల్ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోకుల్ కృష్ణారెడ్డి ఆయన సొంత గ్రామమైన భీమవరంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం నంద్యాల పట్టణంలోని ప్రాంతాల్లో, పలు బూతులలో తిరిగి ఓటింగ్ శాతాన్ని పరిశీలించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న టీడీపీ అభ్యర్థి

విశాలాంధ్ర - వెలుగోడు : మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి తన స్వగ్రామం వేల్పనూరులో కుటుంబంతో జెడ్పీ హైస్కూల్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సమస్యాత్మకమైన కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర- బనగానపల్లె: సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గం కేంద్రంలోని బనగానపల్లి టౌన్ నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలీసు అధికారులకు తీసుకోవాల్సిన చర్యల గురించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, వెంకటేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ రెడ్డి, ఆర్మడు రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

వాదోపవాదాలు, ఆరోపణలు మధ్య సాగిన పోలింగ్..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో సోమవారం ఇరు పార్టీల ఆరోపణలు, వాదోపవాదాల మధ్య పోలింగ్ కొనసాగింది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి కనిపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంటకు 44.64 శాతము పోలింగ్ జరగగా మూడు గంటలకు 65.17 శాతానికి చేరుకోవడం విశేషం. కాగా 5 గంటలకు 71.13 శాతం నమోదయింది. ఆళ్లగడ్డ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలోని 163 పోలింగ్ కేంద్రంలో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఆళ్లగడ్డ మండలంలోని జి.జంబులదిన్నె, ఓబులంపల్లి గ్రామాల్లో పోలింగ్ సందర్భంగా స్వల్ప ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆళ్లగడ్డ పట్టణంలో ఇరుపార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణం టీబీ రోడ్‌లోని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ ఇంటి వద్ద వారి వాహనాలను పోలింగ్ సరళి పరిశీలించేందుకు పోలీసులు అనుమతించక పోవడంతో భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు డీఎస్పీ షర్ఫుద్దీన్, సీఐ రమేష్ బాబు, పట్టణఎస్సైలు షేక్ నగీన, వెంకటరెడ్డిలతో మాకు ఒక న్యాయం.. అధికార పార్టీకి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. అనుమతి విషయంలో అందరికీ ఒకే న్యాయం ఉండాలని వారు పోలీసులను కోరారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రం ఎదురుగా టీబీ రోడ్డుపై వైకాపా నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి, డీఎస్పీ పోలీసు అధికారులతో వాహనాల అనుమతి విషయంలో మాట మాట పెరుగగా సహకరించాలని కోరగా సుదర్శన్ రెడ్డి వెను తిరిగి వెళ్లిపోయారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర-అవుకు: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని పలు గ్రామాలలో ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్ క్రమేణ పుంజుకుని 73శాతం పోలింగ్ నమోదయింది. నెలకుపైగా భారీ ఉష్ణోగ్రతలతో భానుడు ప్రతాపాన్ని చూపించినా పోలింగ్ రోజున మండలంలో కాస్త విరామం ఇవ్వడంతో ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలోని 50 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ సజావుగా మూసింది. అవుకు పట్టణంలోని 60 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం నెమ్మదించడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. 6 గంటల వరకు లైన్‌లో వేచి ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. మండలంలో 47,731 మంది ఓటర్లు ఉండగా 73శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు మండలంలో ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, స్థానిక, మహిళ ఎస్సై తో కలిపి ముగ్గురు ఎస్సైలు, ఏడు మంది ఏఎస్ఐలు వంద మంది పోలీసులు విధులు నిర్వహించినట్లు ఎస్సై కిరణ్ బాబు తెలిపారు. ఏది ఏమైనా మండలంలో సమస్య, అతి సమస్య ఆత్మక గ్రామాలు ఉన్నప్పటికీ ఎలాంటి సంఘటనలు జరగకపోవడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య శిబిరాల ఏర్పాటు చేసినట్లు ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యమునలు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు

- ఓటు వేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు ప్రముఖులు

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల పట్టణంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నంద్యాల పట్టణం క్రాంతినగర్‌లోని ఏపీ మోడల్ స్కూల్లోఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి నంద్యాల పట్టణం గాంధీనగర్‌లోని హిందూ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు తన విలువైన ఓటు హక్కును వినియోగించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన విలువైన ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తన తండ్రి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి ఓటు రామకృష్ణ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే ఆయన కుటుంబసభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూల్సాన్ పేట నందుగల పురపాలక బాలికల ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల లో పిఎస్ నెంబర్ 74 నందు తన ఓటు హక్కును నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్, వారి కుమారులు ఎన్ఎండీ పర్వేజ్, ఎన్ఎండీ ఖలీల్‌తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డితో పాటు పలువురు పుర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవడంలో

మేము సైతమంటూ..

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 14 మే , 2024

పత్తికొండలో ఓటుహక్కు వినియోగించుకున్న రామచంద్రయ్య

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అభ్యర్థి వి.రామచంద్రయ్య సోమవారం పత్తికొండ పట్టణం లోని 58వ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని డిగ్రీకాలేజీలో ఆయన సోమవారం ఉదయం తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ఈసందర్భంగా యన పత్తికొండ, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల్లో పర్యటించి పోలింగ్ సరళి పరిశీలించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు కుమారుడితో కలసి సోమిశెట్టి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 183 పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధంతో సరైన నాయకుడిని ఎన్ను కోవాలని, ఓటు హక్కుతో సరైన పాలనకు శ్రీకారం చుట్టాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పాణ్యం మినహా జిల్లాలో 64.08 శాతం పోలింగ్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : జిల్లాలో 74.25శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలు ప్రారంభమైంది. రాత్రి 10 గంటల వరకు కొనసాగిన వివరాల మేరకు 8అసెంబ్లీ నియోజకవర్గాలు కలిపి 64.55 శాతం నమోదైనట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారిణి డా. జి.సృజనతెలిపారు.కర్నూలు-64.24,పాణ్యం-73.62, పత్తికొండ-81.35, కోడుమూరు-72.68, ఎమ్మిగనూరు- 81.71,మంత్రాలయం-78.89,ఆదోని-63.74, ఆలూరు-77.14 శాతంగా నమోదు డా.జి.సృజన వెల్లడించారు. ముఖ్యంగా మహిళలు, యువకులు, వృద్దులు పోటీ పడి ఓటుహక్కు వినియోగించుకోవడం విశేషం.రాత్రి 7 గంటల సమయం తర్వాత కూడా పోలింగు కొనసాగుతుండటంతో పోలింగ్ శాతం వివరాలు మరింత జాప్యం అయ్యే అవకాశం ఉందని జిల్లా అధికారులు తెలిపారు.

వెల్దుర్తి మండలంలో రాత్రి వరకు కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియ

విశాలాంధ్ర -వెల్దుర్తి: సార్వత్రిక ఎన్నికలు సోమవారం ఉదయం 7 నుంచి ప్రారంభమైన పోలింగ్ 10 గంటల సమయానికి ఊపందుకుంది. 7 గంటల నుంచి ఓటేసేందుకు అధికసంఖ్యలో మహిళలు, యువత, పోటెత్తారు. వైసీపీ పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి చెరుకులపాడులో రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.పత్తికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు బోగోలు గ్రామాన్ని సందర్శించారు. మండల పరిధిలోని బోగోలు, రామళ్లకోట, పుల్లగుమ్మి గ్రామాల్లో రాత్రి అయినా పోలింగ్ కొనసాగుతుంది. ప్రజలు పొలాలు, పనులకు, నిమిత్తం వచ్చేసరకు పోలింగ్ బూతుల దగ్గరికి 6 గంటల లోపు వచ్చిన వరకు టోకెన్లు ఇవ్వడంతో పోలింగ్ రాత్రి ఎంత టైం అవుతుందో తెలియని పరిస్థితి ఉంది. ప్రస్తుతం వెల్దుర్తి మండలం పోలింగ్ శాతం రాత్రి 8 గంటలకు, పోలింగ్ శాతం 76.77 ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ కొనసాగుతోంది.

నాఓటు వేరే వాళ్లు వేశారు నగిరి ఫాతిమాబీ

విశాలాంధ్ర-గోనెగండ్ల: నాఓటు వేరే వాళ్లు వేశారని నగిరి ఫాతిమాభీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా నగిరి ఫాతిమాభీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటుహక్కువినియోగించుకోవాలని ఆధికారులు అంటారు.కానీ మండల కేంద్రమైన గోనెగండ్ల స్థానిక 241 బూత్‌లో నాఓటు వినియోగించడానికి వెళ్లితే ఎన్నికల అధికారి మాట్లాడుతూ నీ ఓటు వేరే వాళ్లు వేశారని అన్నారు. దీంతో నగిరి ఫాతిమాభి ఎన్నికల ఆధికారితో వాగ్విదం దిగడంతో ఆధికారులు టెండర్ ఓటు వేయించారు.ఇప్పటికైన సంబధితఆధికారులు స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా ఆధికారులు చూసుకోవాలని కోరారు.

104 బసాపురంలో ఈవీయంల మొరాయింపు

విశాలాంధ్ర-ఆదోనిటౌన్:మండల పరిధిలోని 104 బసాపురం లో ఈవీయంలు మొరాయించడంతో పోలింగ్ దాదాపు మూడు గంటల ఆలస్యమైంది. వివరాల్లోకెళ్తే పోలింగ్ మొదలైనప్పటినుండి సాయంత్రం వరకు అంతా సజావుగానే జరిగింది. కానీ సుమారు సాయంత్రం 4:30 గంటల సమయంలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ నిలిపివేశారు.పోలింగ్ నిర్దేశిత సమయం ముగియడంతో ఓటర్లు బార్లుతీరారు. అనంతరం రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు కొత్త ఈవీఎంలు తెప్పించి పోలింగ్ జరిపారు.

భోజనం కోసం పోలింగ్ నిలిపివేసిన అధికారులు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరు లో భోజనం చేస్తామని ఏకంగా సోమవారం పోలింగ్‌నే కొద్ది సమయం నిలిపి వేశారు. దీంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాల ముందు క్యూ లో ఎన్నికల అధికారులు కూర్చోవడం గమనార్హం. ఎన్నికల నిబంధనలు తెలిసి కూడా పోలింగ్ అధికారి నిర్లక్ష్యంగా భోజనం కోసం అర గంటకు పైగా నిలిపి వేయడంతో ఓటర్లు అసహనానికి గురయ్యారు. నిబంధనలు పాటించని పీవోపై చర్యలు తీసుకోవాలని ఓటర్లు డిమాండ్ చేశారు.

పత్తికొండ నియోజకవర్గంలో 75.60 శాతం ఓట్లు నమోదు

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకే ఓటర్లు ఆయా పోలింగ్‌స్టేషన్ల దగ్గర ఓటు వేసేందుకు ఓటర్లు ఉత్సాహం చూపించారు. నియోజకవర్గంలో మొత్తం 75.60 శాతం ఓట్లు నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఓటుహక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు

విశాలాంధ్ర- జిల్లా పరిషత్తు : కర్నూలు జిల్లా కేంద్రంలో కొత్తపేటలోని సెయింట్ జోసఫ్ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పో లింగ్ కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సతీమణితో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా కొన సాగుతున్నాయి. జిల్లా పరిధిలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలవద్ద ఎప్పటి కప్పుడూ భద్రతను పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు అత్యంత విలువైనది. పౌరులు ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర-కృష్ణగిరి : మండలంలో 15 గ్రామ పంచాయతీలు 36 గ్రామాలు ఉండగా 36,775 ఓటర్లు ఉన్నాయి మొత్తం 40 పోలింగ్ కేంద్రాల్లో 40 బూతుల్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగిసినట్లు రిటర్నింగ్ అధికారిణి అనురాధ తెలిపారు. ప్రస్తుతం 70 శాతం మండలంలో పోలింగ్ నమోదయింది. ఇంకా 8 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధులను జాగ్రత్త కొనసాగించినందుకు ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు .మండలంలో క్రిష్ణగిరి ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా మొబైల్‌టీమ్స్ నిర్వహించి ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు ఎస్సై గట్టి చర్యలు తీసుకున్నారు.

ఆర్ట్స్ కళాశాల పోలింగ్ కేంద్రంలో స్వల్ప ఉద్రిక్తత

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: ఆర్ట్స్ కళాశాల పోలింగ్ బూత్‌లో పోలింగ్ ఏజెంట్ విషయంలో ఇరుపార్టీల నాయకుల అభ్యంతరాలతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకెళితే ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన 134వ బూత్‌లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి కు ఏర్పాటుచేసిన పోలింగ్ ఏజెంట్‌కు అనుమతి పత్రం లేకపోవడంతో వైసీపీ ఏజెంట్లు అభ్యంతరం తెలిపారు.కానీ పోలింగ్ అధికారి కలగజేసుకొని కూటమి అభ్యర్థిని అనుమతించడంతో వైసీపీ నాయకులు అడ్డు తెలిపారు. దీంతో పోలింగ్ అధికారి కూటమి అభ్యర్థిని బయటికి పంపించారు. అక్కడ ఇరు పార్టీల కార్యకర్తలు గుమి కూడడంతో డీఎస్పీ శివ నారాయణ స్వామి ఇరుపార్టీల నాయకులను బయటికి పంపడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ఓట్ల కోసం భారీగా వచ్చిన వలస ప్రజలు

విశాలాంధ్ర-హెరాళగుంద:మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి వలసవెళ్లిన ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. బెంగుళూరు, విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు పిల్లపాపలతో తట్టా బుట్టలు నెత్తికేసుకొని వాహనాల్లో గ్రామాలకు చేరుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. హోన్నూరుకొట్టాల చెందిన వలస కూలీలు బెంగళూరు నుంచి ప్రత్యేక బస్సులు గ్రామానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వేయడానికి నాన్న అష్ట కష్టాలు పడి బస్సులో వచ్చామని ఓటు వేయడానికి వచ్చామని అన్నారు అలాగే అమెరికా, ఆస్ట్రేలియా ఇతర విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు కూడా ప్రత్యేక చార్జీలు చెల్లించి ఓటు హక్కు కోసం తమ గ్రామానికి చేరుకున్నారు .ఓటు వజ్రం లాంటిదని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉన్నదని అందుకోసమే అమెరికా నుంచి వచ్చామని ఎన్ఆర్ఐ ఈ అమ్మ వివేకానంద పేర్కొన్నారు.

చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్

ఓటు వేసి మృతి చెందిన ఓటరు
రాజకీయ పార్టీల వెన్నులో వనుకు
ఓటరు ఎటు మొగ్గుచూపారా అన్న ఆందోళన
ప్రభుత్వ వ్యతిరేఖతతో ఓటు వేశారంటున్న టీడీపీ
సంక్షేపథకాలను చూసి ఓటువేశారంటున్న వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : చెదురు ముదురు సంఘటనలు మినహా ఓట్లు ప్రశాంతంగా జరిగాయి. ఓట్లు ఎక్కువగా పోల్ కావడంతో రాజకీయ నాయకుల వెన్నులో వనుకు పుడుతుంది. ప్రభుత్వం వ్యతిరేఖతతో ప్రజలు కసిగా వచ్చి ఓటువేశారని తెలుగుదేశం వారు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వారు వైసీపీకి అనుకూలంగా ఓట్లు వేశారని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఓటరు ఎటువైపు మొగ్గుచూపారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. మంత్రాలయం నియోజక వర్గంలోని మాధవరం 53వ పోలింగ్ బూత్ వద్ద తెలుగు ఈరన్న (65) ఓటు వేసి భయటకు వచ్చి అకస్మాత్తుగా మృతి చెందాడు. కర్నూలు నగరంలో సిల్వర్ జూబ్లీ కాలేజి వద్ద పోలింగ్ స్టేషన్ వద్ద వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్త అర్జున్‌పై దాడి చేసి గాయపరచారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కావలసి ఉండగా, తెల్లవారు జామున కురిసిన వర్షం కారణంగా పోలింగ్ స్టేషన్‌ల వద్ద నీరు చేరడంతో విద్యుత్ అంతరాయం వలన కొంత ఆలస్యంగా ప్రారంభం అయింది. చాలా చోట్ల ఈవీఎంలు నెమ్మతించడం వలన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరి ఒక్కోక్కరు మూడు గంటల మేరా వేచి చూడవలసి వచ్చింది. వృద్దులు పెద్దఎత్తున ఓట్లు ఉపయోగించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా మహిళలు పోలింగ్‌లో పాల్గొన్నారు.ఉదయం 7 గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం 8 గంటల వరకు ఓటర్లు క్యూలైన్‌లలో నిలుచొని ఉండటం విశేషం.

ఓటుహక్కు వినియోగించుకున్న ఏ.ఎండి ఇంతియాజ్

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఏఎండి, ఇంతియాజ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి కొత్తపేట సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లోని 177 పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సేయింట్ జోసెఫ్ హైస్కూల్‌తో పాటు ఇతర పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంద న్నారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి, మంచిచేసే నాయకులను ఆశీర్వదించాలని కోరుతున్నానన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న టీజీ భరత్

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి టి.జీ భరత్ ఎన్ ఆర్‌పేటలోని శ్రీ లక్ష్మి హై స్కూల్‌లో సోమవారం తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం నియోజక వర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఆయన పోలింగ్ సరళిని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఎంతో విలువైనదని, ఓటు అనే వజ్రాయుధంతో మంచి చేసే నాయకున్ని ఎన్నుకోవాలని టి.జీ భరత్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి-డా.జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లు అందరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన రిటర్నింగ్ అధికారులను ఫోన్ ద్వారా అదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెబ్ కాస్టింగ్ ద్వారా అన్ని నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కమాండ్ కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా అన్ని నియోజక వర్గాలలోని పోలింగ్ సరళిని పరిశీలిస్తూ పోలింగ్ కేంద్రాల బయట ఓటర్లు ఎక్కువ సేపు వేచి ఉండకుండా పోలింగ్ కేంద్రాలల్లో పోలింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారుల ద్వారా సెక్టార్ ఆఫీసర్లకు, బిఎల్‌ఓల ద్వారా పోలింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రిటర్నింగ్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా పోలింగ్ సమయం పూర్తి అయిన కూడా పోలింగ్ కేంద్రాల బయట ఎంతమంది ఓటర్లు ఉన్న వారికి స్లిప్స్ పంపిణీ చేసి అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. పోలింగ్ పూర్తి అయిన తరువాత ఈవిఎంలను జాగ్రతగా సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేలా చర్యలు తీసుకోవాలనిజిల్లా ఎన్నికల అధికారి రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ జాఫర్, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర-కోసిగి : మండలంలోని 62 పోలింగ్ కేంద్రాల పరిధిలో సోమవారం పార్లమెంటు అసెంబ్లీఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయమే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. మండలంలో అధికారులు ఏర్పాటుచేసిన 62 పోలింగ్ కేంద్రాలలో 55098మంది ఓటర్లు గాను 40016 ఓట్లు నమోదు అయినట్లు తెలిపారు. సమాచారం అందే సమయానికి గాను 75% పోలింగ్ నమోదయినట్లు రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. కొన్ని గ్రామాల్లో చెదురు మొదలు ఘటనలు తప్ప మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. కొంతమంది ఓటర్లు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మరి కొన్ని చోట్ల త్రాగడానికి నీరు నీడ లేక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.డిఎస్పీ సీతారామయ్య , సిఐ ప్రసాద్ , ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర-తుగ్గలి,మద్దికేర: మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా స్వేచ్ఛగా వినియోగించుకున్నారు.పత్తికొండ నియోజకవర్గపు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి మండల తెలుగు దేశం పార్టీ నాయకుడు తుగ్గలి నాగేంద్ర మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు.పలుచోట్ల ఈవీఎంలు మురాయించడంతో రాత్రి 8:30 వరకు ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో ఎప్పుడు లేని విధంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం విశేషం. ఇందులో తుగ్గలి మండల ఓటర్లు 85 శాతం,మద్దికేర మండల ఓటర్లు 83.6 శాతం ఓటును వినియోగించుకొన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ఓటుహక్కును వినియోగించుకున్న శ్రీ మఠం పీఠాధిపతి

విశాలాంధ్ర-మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్రతీర్థులు సోమవారం ఓటు హక్కును వినియోగించుకుని ప్రతి ఒక్కరూ కూడా ఓటు హక్కు వజ్రం లాంటిదని ఓటు విలువ ఆయన అందరికీ తెలియజేశారు.అలాగే తన ఓటు హక్కుకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై బాలనాగిరెడ్డి నియోజక వర్గ కేంద్రమైన మంత్రాలయం వినియోగించుకున్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

విశాలాంధ్ర -చిప్పగిరి : మండల కేంద్రమైన చిప్పగిరికి చెందిన రైతు కొండా వెంకటేష్ (45) విద్యుదాఘాతంతో సోమవారం మృతి చెందారు. ఉదయం వర్షం కురుస్తుండడంతో ఇంటి పైకప్పుపై నిలిచిన నీటిని తొలగించడానికెళ్లి మృతి చెందారు. మృతునికి భార్య, దివ్యాంగం కలిగిన కుమారుడు, నలుగురు ఆడపిల్లలున్నారు.

చిప్పగిరిలో పిడుగుపాటుతో యువకుడు మృతి

మండల కేంద్రమైన చిప్పగిరిలో పిడుగుపాటుతో సురేష్(26) అనే యువకుడు పిడుగుపాటుతో సోమవారం మృతి చెందారు. ఎద్దుల పాక నిద్రిస్తున్న కొనకొండ్ల సురేష్ రాత్రి పిడుగుపాటుకు మృతి చెందిన విషయాన్ని మృతుడి తండ్రి సుంకన్న తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర-ఆస్పరి : మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. అన్ని చోట్లా ఓటర్లు పెద్దఎత్తున పోలింగ్‌లో పాల్గొనడంతో ఎలక్షన్ జోష్ కనిపించింది. ప్రతిఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు భారీ సంఖ్యలో తరలి రావడంతో అనేక గ్రామాల్లో భారీగా క్యూలైన్లు కనిపించాయి. మండలంలో దాదాపుగా 65 శాతానికి పైగా ఓట్లు పోలయ్యాయని, నాలుగు గ్రామాలలో ఇంకా పోలింగ్ కొనసాగుతుందని, పూర్తిస్థాయి పోలింగ్ శాతం ఎన్నికల సిబ్బంది నివేదికల రిసీవింగ్ తర్వాత తెలుస్తుందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. మండలంలో జొహరాపురం, కైరిప్పుల, ఆస్పరి, కారుమంచి, చిన్నహెరాతూరు తదితర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఆలూరు వైసీపీ అభ్యర్థి విరుపాక్షి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్రగౌడ్‌లు సందర్శించి ఎన్నికల పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మండలంలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ

విశాలాంధ్ర-కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పరిధిలోని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు అన్ని గ్రామాల్లో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసు అధికారుల బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా అన్ని పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ సజావుగా సాగింది.ఈసారి కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకున్న యువత మొదటిసారి ఎన్నికల్లో తమ ఓటుహక్కును ఎంతో ఉత్సాహంగా సద్వినియోగం చేసుకున్నారు.

మండల పరిధిలోని లద్దగిరిలో పోలింగ్ కేంద్ర సంఖ్య 272లో కుడా చైర్మన్,వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

పెద్ద హ్యాటలో ఓటేసిన టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ

విశాలాంధ్ర-హెరాళగుంద : మండలంలో 47 పోలింగ్ బూత్‌లో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థులకు ఓటర్లు తమ ఓటుహక్కును వేశారు.ఉదయం 7 గంటలకే ఓటర్లు పోలింగ్ బూతుల వద్ద బారులు తీరి నిలబడి తమఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. సోమవారం పెద్దహ్యేట, హెున్నూరు కొట్టాల, హెరాళగుంద 37, ముద్దటమాగి బూతుల్లో ఈవీఎం మిషన్లో మొరాయించడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పోలింగ్ అధికారులు మాదన్న ఉన్నతాధి కారులకు దృష్టికి తీసుకువెళ్లి ఈవీఎంలను మరమ్మతు చేసి ఎన్నికలను జరిపారు. ఆలూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బి. వీరభద్ర గౌడ కుటుంబ సమేతంగా పెద్దహ్యాట పోలింగ్ బూతులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల్లో చదురుమదురు సంఘటన తప్ప ప్రశాంతంగా జరిగాయి.